1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | అక్టోబర్ 23, 2023 | www.navatelangana.com

సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి

నవతెలంగాణ-వేములపల్లి



నాగార్జున సాగర్ ఎడమకాల్వకు మరో వారం రోజుల పాటు నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి పాదూరు శశిధర్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో రైతులు వరి పంటసాగు చేశారన్నారు. ఈ సంవత్సరం తీవ్ర అనావృష్టి వలన ప్రాజెక్టులకు నీరు రాక ఆయకట్టు పరిధిలో భూగర్భ జలాలు నీటమట్టం పడిపోయి చేతికందె పొలాలు ఎండిపోవడంతో రైతులు అప్పుల పాలయ్యార న్నారు. ప్రభుత్వం దృష్టి సారించి నోటికి అంది వచ్చిన పొలాలను కాపాడడం కోసం పదిరోజుల పాటు ప్రభుత్వ యంత్రాంగం మరొక సారి నీటిని విడుదల చేసి పంటలు కాపాడాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు చల్లబొట్ల ప్రణీత్‌రెడ్డి,పతాని శ్రీను,కోడిరెక్క వెంకన్న,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం సరంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ దామెర అబ్బయ్య ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఆదివారం మండల అధ్యక్షుడు ముద్ద నరసింహగౌడ్ ద్వారా కుటుంబాన్ని పరామర్శించి 20వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ పోకల నర్సింహ, మండల కమిటీ సభ్యులు రామిడి యాదిరెడ్డి, బండ యాదయ్య, మాధగోని కృష్ణయ్య,కొట్టం శ్రీనివాస్ యాదవ్, దామెర జీవన్, రాములు, సాయికుమార్, తదితరులు, పాల్గొన్నారు.



బీఆర్ఎస్, బీజేపీలను ఓడించండి

●మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-దామరచర్ల

రానున్న ఎన్నికలలో బీజేపీ ,బీఆర్ఎస్‌లను ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు,మాజీఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.దామరచర్ల ఆపార్టీ కార్యాల యంలో నిర్వహించిన దామరచర్ల అడవిదే వులపల్లి పార్టీ మండల కమిటీల సమావేశంలో ఆదివారం ఆయన మాట్లాడారు.అవినీతికర మతోన్మాద రాజకీయాలను అనుసరిస్తున్న బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు తోడుదొంగలుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.అడ్డగోలుగా సంపాదించిన అవినీతి సొమ్ముతో రాజకీయాలను ప్రభావితం చేసి కోట్లకు పడిగెత్తిన రాజకీయ



నాయకులకు ఈ ఎన్నికలలో బుద్ధి చెప్పాలన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు, బీసీబంధు పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ఓట్ల పథకంగా మార్చిందని తెలిపారు.డబుల్ ఇళ్ల బెడ్ రూమ్ కట్టించి పేదవాడికి ఇస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్ ఊరికి ఒక కోడి ఇంటికో ఈక లాగా చేస్తున్నారన్నారు.బీజేపీ మతోన్మాద రాజకీయాలు చేస్తూ దేశ ప్రజలను విభజన చేసి దేశ సంపదను కొద్ది మందికి దోచి పెడుతుందని పేర్కొన్నారు.రానున్న ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్, గిరిజనసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధీరావత్ రవినాయక్, రైతుసంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,సీపీఐ(ఎం) దామరచర్ల మండలకార్యదర్శి వినోద్‌నాయక్, నాయకులు పాపానాయక్, దయానంద్, కోటిరెడ్డి, బాలసైదులు, సర్వయ్య, సైదానాయక్,హన్మంతు, పాల్గొన్నారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు


నకిరేకల్‌లో..

నవతెలంగాణ-పెద్దవూర

మండలవ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. 'వెళ్లిరా బతుకమ్మ.. మళ్లీ రావమ్మా' అంటూ ఆడపడుచులు బతుకమ్మకు ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు.అందంగా పేర్చిన బతుకమ్మలతో తెలంగాణలోని పల్లెలు, పట్టణాలు కళకళలాడుతున్నాయి. మహిళలు బతుకమ్మ పాటలు పడుతూ నృత్యాలతో వేడుకలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. ప్రజలంతా వేడుకలా చుస్తూ కనువిందు చేశారు.


చిట్యాలలో..

మాడుగులపల్లి : మండలంలోని కుక్కడం,గంధ్రవాణిగూడెం గ్రామాలలో ఆడపడు చులంతా పలు రకాల ఆకులు, పువ్వులతోటి శ్రద్ధగా బతకమ్మను పేర్చి గౌరీమాత పూజ నిర్వహించి అనంతరం సద్దుల బతుకమ్మ పండుగను ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు.

చిట్యాలటౌన్ : చిట్యాల పట్టణకేంద్రంలో సద్దుల బతుకమ్మను ఘనంగా జరుపుకున్నారు.పలు వార్డులలో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా సద్దుల బతుకమ్మ పండుగను నిర్వహించడం ఆనవాయితీ. బతుకమ్మ పాటలతో మహిళలు, యువతులు ఆడుతూ పాడుతూ ఆనందోత్సాహంతో బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు.

నకిరేకల్ : తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు.శనివారం సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మల ఆటపాట కార్యక్రమాలలో వేరువేరుగా పాల్గొని మాట్లాడారు. మండలంలోని మండలపురం, నోముల, మంగళపల్లి గ్రామాలలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, వల్లభాపురం గ్రామంలో జరిగిన వేడుకల్లో జెడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


హాలియాలో..

హాలియా: బతుకమ్మ వేడుకల్లో భాగంగా హాలియాలో పదవ వార్డు కౌన్సిలర్ చింతల దీప్తి చంద్రారెడ్డి అతిపెద్ద బతుకమ్మను పేర్చి ఊరేగింపుగా ఆలయాన్ని చేరుకున్నారు. ఈ సందర్భంగా చింతల దీప్తి మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ఆడపడుచులకు ప్రతిక లాంటి పండగ అని అన్నారు.

చండూర్: చండూరు మండలంలో, మున్సిపల్ కేంద్రంలోనూ సదుల బతుకమ్మను, మహిళలు తీరక్క పువ్వుల తోటి మహిళలు బతుకమ్మను పేర్చి ఆటపాటలతో ప్రముఖ దేవాలయం ముందు బతుకమ్మను ఘనంగా ఆడారు.


కోదాడలో..

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న,కౌన్సిలర్లు కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, చిలుకూరి రాధిక శ్రీనివాస్,అన్నపర్తి శేఖర్,కొండేటి యాదయ్య, చేనేత సహకార సంఘం చైర్మన్ జూలూరు శ్రీనివాసులు,సర్పంచులు,ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: మండల పరిధిలోని గణపవరం గ్రామంలో బతుకమ్మ పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో వట్టికూటి బిక్షవమ్మా బత్తిని రేణుక, వట్టికూటి నాగేంద్ర, కుక్క డప్పు వీరమ్మ, ఒట్టికూటి సుజాత, బత్తిని రాధా తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన బతుకమ్మ సంబరాల్లో మునిసిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .మాజీ మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు ఈ సంబరాల్లో బతుకమ్మలను అందంగా పర్చుకొని వచ్చిన మహిళలకు ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్ధి పంచమి బహుమతులు, చీరలను ప్రధాన చేశారు అంతేకాకుండా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహు మతిని ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన దోంతగాని శ్రీనివాస్ గౌడ్ పండ్ల హుస్సేన్ కడియాల రామకృష్ణ పాల్గొన్నారు.


నల్లగొండలో..



ఎన్నికల్లో మైనార్టీల సత్తా ఏంటో చూపిస్తాం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీల సత్తా ఏంటో చూపిస్తామని ముస్లిం మైనార్టీ కార్యచరణ వేదిక నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ ఎండి కైసర్ పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన ముస్లిం మైనార్టీ ఐక్య కార్యచరణ వేదిక నకిరేకల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎండి సర్వర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలలో, గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేస్తామని ముస్లిములను ఓటు బ్యాంకుకే వాడుకుంటున్న రాజకీయ నాయకులకు రాబోయే శాసనసభ ఎన్నికలలో తగిన గుణపాఠం చెబుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట ఎంపీటీసీ ఎండి యూనిస్,అక్రమ్, సాధిక్, లతీఫ్‌ఖాన్, ఫయాజ్, సిరాజ్,ఖాలీద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన రిక్షా కార్మికుడు రాచకొండ లింగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.దహన సంస్కారాల నిమిత్తం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంటసీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండ శంకం గౌడ్, నాయకులు ఎండి.యూసుఫ్, చనగాని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక ప్రసాద్, వంటెపాక నక్షత్, కొండ భారతి, చనగాని నాగరాజుగౌడ్, సురేష్, మహేష్, ప్రభుకుమార్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

నకిరేకల్ టికెట్ కోసం దరఖాస్తు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతాకుల అంజయ్య రాష్ట్ర అధ్యక్షుడుకి జ్ఞానేశ్వర్‌ను కలిసి దరఖాస్తు అందజేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు కుందారపు కృష్ణాచారి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కనకదుర్గ అమ్మవారికి గుత్తా అమిత్‌రెడ్డి ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ 10వ వార్డులో దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 13వ కనకదుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆదివారం శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా వెంకటరెడ్డి ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి కనకదుర్గ అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఉత్సవ కమిటీ సభ్యులు గుత్తా అమిత్‌రెడ్డిని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావంతో కలిగి ఉండాలన్నారు.అందరూ ప్రశాంత వాతావరణంలో దసరా పండుగను జరుపుకోవాలన్నారు. పట్టణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య,బీఆర్ఎస్ నాయకులు గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తీగల శివ, బెల్లం నవీన్ కుమార్, గండూరి రామకృష్ణ,చింతపల్లి ప్రవీణ్, కంభంపాటి సతీష్, ఐలాపురం నరేష్, సిలువేరు రిశ్వంత్, బెల్లి అశోక్,జి.మణికంఠ,తీగల శ్రీకాంత్, దూదిగామారాజు,తీగలపవన్,పిల్లి రవి,కంబాలపల్లి ప్రవీణ్, గూడ సాయికిరణ్, చింతపల్లి మహేష్, మిడిదొడ్డి సాయి, మేకల గణేష్ రెడ్డి, దొమ్మాటి సురేష్, సిలువేరు భాను,నరముల శివ, టి.రామ్‌చరణ్ తదితరులు పాల్గొన్నారు.



కనకదుర్గాదేవి శోభాయాత్రలో ఎమ్మెల్యే



పట్టణ కేంద్రంలో కనకదుర్గ అమ్మవారి శోభయాత్ర సందర్భంగా నిర్వహించిన రథోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ,చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్ఎస్ పట్టణఅధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, కనకదుర్గ దేవాలయ చైర్మెన్ శీల సత్యనారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ...నేతాజీ యువజనసంఘం ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలోని సంతోష్‌నగర్ నందు 9వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుత్తా అఖిలఅమిత్‌రెడ్డి దంపతుల సహకారంతో అన్నదానం నిర్వహించారు .ఈ సందర్భంగా గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నదానాన్ని ప్రారంచారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన సైదులు, మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి,ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు వనమావెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, తేరటిపల్లి హనుమంతు, కోనేటి కృష్ణ, జగిని భిక్షంరెడ్డి, మెండేసైదులు, సంఘం అధ్యక్షుడు శిరబోయిన కృష్ణ, కడారిసత్యనారాయణ,కొల్లోజు శ్రీనివాస్,రాధారపు గిరి, కొత్తపెల్లి శ్రీనివాస్,కొత్తపల్లి నవీన్, కమ్మలపెల్లి సత్యనారాయణ, మన్విత్‌రెడ్డి,కొత్తూరు రాము, నల్లమల్లేష్, కడారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఆదివారం నేరేడుగొమ్ము మండలం పెద్దమునగల్‌లో తుల్జాభవాని అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేకపూజలు నిర్వహించారు . ఆయన వెంట ఆలయ పూజారి జీవన్ బకత్, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ శోభ ఏవీరెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్, టీపీసీసీ సభ్యులు జాల నర్సింహారెడ్డి వేణుధర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్క మల్ల వెంకటయ్యగౌడ్, నాయిని మాధవరెడ్డి, సిరాజ్‌ఖాన్, చందంపేట జెడ్పీటీసీ బుజ్జి లచ్చీరాంనాయక్, వెంకటేశ్వర్‌రావు, లోకసాని కృష్ణయ్య, లోకసాని శ్రీదర్ రెడ్డి, కోతి యుగేందర్ రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, నారాయణనాయక్, రాంసింగ్‌నాయక్, కిన్నెర హరికృష్ణ, బస్వా రెడ్డి, రంగారెడ్డి, రాజ్యవర్ధన్‌రెడ్డి, వెంకటయ్య, గిరియాదయ్య, ధర్మారెడ్డి, రాజేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధునాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మర్రిగూడ



బీఆర్ఎస్ చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి ఆకర్షితులై మర్రిగూడ మండలం ఇందుర్తి,మేట ిచందాపూరం గ్రామాలకు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు గిరి యాదయ్య ,సోమి యాదయ్య, చేపూరి యాదయ్య, బొల్లోజు బ్రహ్మచారి ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షుడు తోటకూరి శంకర్‌యాదవ్, నామాపురం ఎంపీటీసీ సరిత నగేష్,ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్‌గౌడ్, సీనియర్ నాయకులు లపంగిభిక్షం, దొడ్డి శ్రీను, పాల్గొన్నారు.

రూ.50వేల పైనగదుకు ఆధారాలు తప్పనిసరి

నవతెలంగాణ-మర్రిగూడ



తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో ఒక వ్యక్తి రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్తే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, లేనిపక్షంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నగదును సీజ్ చేసి ట్రెజరీకి పంపుతామని ఎస్ఐ కే. రంగారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఒక వ్యక్తి రూ.3 లక్షల వరకు నగదు తీసుకువెళ్లవచ్చని, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమన్నారు.ప్రతిఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించి ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా సహకరించాలని కోరారు.

చెట్టుకు ఢీకొన్న ప్రయివేట్ బస్సు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం పెద్దకాపర్తి సమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది.ఒక ప్రైవేటు బస్సు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టింది. ఇరువురికి తీవ్ర గాయాలు కాగా వారిలో డ్రైవర్‌కు కాలు విరిగింది. మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. హైదరాబాదు నుండి గుంటూరు వెళుతున్న ఈ బస్సులో ప్రమాద సమయంలో 45 మంది ప్రయాణికులు ఉన్నారు. చిట్యాల ఎస్సై రవి సమాచారం తెలిసిన వెనువెంటనే సిబ్బందితో సంఘటనాస్థలానికి చేరుకొని ప్రయాణికులను రక్షించే చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కామినేని ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఘనంగా క్రైస్తవుల ఉపవాస దీక్షలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని దేవరకొండ రోడ్‌లో ఫాస్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో హోరోబు పెంతుకోస్తు ప్రార్థన మందిరంలో ఏడు రోజులుగా నిర్వహించిన క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాస్టర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ దేశ రాష్ట్ర ప్రజలంతా శాంతియుతంగా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని రైతుల పాడి పంటలు బాగా పండాలని ఆ యేసు ప్రభువును కొలుస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో బ్రదర్, పాలరాజు ,బ్రదర్ హోసన్న బెంజిమెన్ ,జాషువా, మోహే, డానియల్, ఇమ్మానుయేల్, తదితర పాస్టర్లు, క్రిస్టియన్ మహిళలు, పురుషులు పాల్గొన్నారు.



పోలీస్ అమరవీరులకు నివాళులు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఆదివారం అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో అధ్యక్షుడ ఎన్‌వీటీ, సభ్యులతో కలిసి పోలీస్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలేసినివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాపోలు నిరంజన్, బత్తుల అమర్, శ్యాంసన్, తాళ్ల సురేష్, డైరెక్టర్‌వాసు, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, వెంకట్, ఆంజనేయులు, ఖాజా, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ కోశాధికారి నరేష్, యాదగిరి, పవన్, శేఖర్, లక్ష్మణ్, యాదయ్య చిన్న, డ్యాన్స్ మాస్టర్ జగన్ పాల్గొన్నారు.



హెల్త్ సీనియర్ అసిస్టెంట్ మృతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పీ క్వార్టర్స్‌లో నివసిస్తున్న నాగర్జునసాగర్ కమలానెహ్రూ ఆస్పత్రిలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న దాసరి శ్రీనివాస్ (47) ఆదివారం గుండె పోటు రావడంతో మృతి చెందారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మిర్యాలగూడలోని ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో గుండెపోటు రావడంతో మృతి చెందారు.మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.మృతదేహాన్ని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ రాజు,షెడ్యూల్ కులాల ఉద్యోగుల సంఘం జిల్లా అదనపు అధ్యక్షులు మాడ్గుల శ్రీనివాస్, బంజారా ఉద్యోగులసంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్‌నాయక్ పూలదండలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో షెడ్యూల్ కులాల ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బాబురావు, వజ్జగిరి అంజయ్య, భిక్షం, జయరాజు,కళాకారుడు అంజయ్య పాల్గొన్నారు.

బోదకాల వ్యాధిపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని పొట్లపహడ్ గ్రామంలో అనంతారం పల్లె దవాఖాన కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ కొనకంచి హరిప్రసాద్ ఆధ్వర్యంలో బోదకాలు వ్యాధి పట్ల ఆదివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోధకాలు వ్యాధిగ్రస్తులకు వస్తువులను పంపిణీ చేసి మాట్లాడారు. బోదకాలు వ్యాది గ్రస్తులు పరిశుభ్ర పరచుకునే విధానం, వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తలు వివరించారు. ప్రతి ఒక్కరూ అల్బెండజల్ మాత్రలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్పమ్మ కృష్ణయ్య, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.



బ్లాక్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షునిగా జ్ఞానయ్య

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నల్లగొండ పార్లమెంటు సభ్యులు నల్లమాడ ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పట్టణం లోని గోవిందపురంకు చెందిన పోతుల జ్ఞానయ్యను ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా పోతుల జ్ఞానయ్య మాట్లాడుతూ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకంతో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.



విద్యుత్ కోతలపై సబ్ స్టేషన్ వద్ద రైతుల ఆందోళన



నవతెలంగాణ-చిలుకూరు

విద్యుత్ కోతలు అధికంగా ఉండడంతో చేతికి వచ్చిన పంట పొలాలు ఎండిపోతున్నాయని, కోతలు లేకుండా విద్యుత్ అందించాలంటూ ఆదివారం మండలంలోని పలు గ్రామాల రైతులు స్థానిక సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. చేతికి వచ్చిన పంటలు నిట్ట నిలువునా ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు ఏ సమయంలో వస్తుందో రాదో తెలియడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని గొప్పలు చెప్పడం తప్ప ఆచరణలో అమలు ఏమాత్రం జరగడం లేదన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి 24 గంటల విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణకు దసరా ఒక ప్రత్యేకమైన వేడుక అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదనే స్ఫూర్తితో చెడు మీద మంచి సాధించిన విజయానికి సంకేతంగా విజయదశమి జరుపుకుంటామని పేర్కొన్నారు. దసరా రోజున శుభసూచకంగా పాలపిట్టను దర్శించి పవిత్రమైన జమ్మిచెట్టుకు పూజలు చేసే సాంప్రదాయం గొప్పదని తెలిపారు. జమ్మి ఆకును బంగారంలా భావించి పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభి మానాలను చాటు కోవడం దసరా పండుగ ప్రత్యేకత అని మంత్రి చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనతికాలంలోనే అభివృద్ధిని సాధించి రాష్ట్రాన్ని ముందంజలో నిలిపిన తెలంగాణ పాలన, దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. విజయానికి సంకేతమైన దసరా నాడు తలపెట్టిన కార్యాలన్ని ఫలించాలని ప్రార్థించారు. విజయదశమి స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో జీవించేలా తెలంజగదీష్ రెడ్డి ప్రార్థించారు.



ప్రభుత్వం జీపీ కార్మికులను మోసం చేస్తోంది



- సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కే. యాకూబ్

నవతెలంగాణ-గరిడేపల్లి

ప్రభుత్వం గ్రామ పంచాయతీ(జీపీ) కార్మికులను మోసం చేస్తోందని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కే యాకూబ్ అన్నారు. మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో ఆదివారం నిర్వహించిన జీపీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీపీ జిపి కార్మికులు తమ సమస్యలు పరిష్కారం కోసం 34 రోజులుగా సమ్మె చేస్తే.. ప్రభుత్వం 15 రోజులు సమయం ఇవ్వండి సమస్యను పరిష్కారం చేస్తాం మూడు నెలలైనా సమస్యలు పరిష్కరించకుండా కార్మికులను మోసం చేసిందని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందని రాష్ట్రవ్యాప్తంగా 95,000 మంది కార్మికులు వీరి ఓట్లు రెండు లక్షల 35000 ఉన్నాయని రాబోవు రోజుల్లో కార్మిక వర్గం ఈ ప్రభుత్వాన్ని దృష్టిలో పెట్టుకోవాలని గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని యాకూబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గోపగాని సత్యం రాజు బాలకృష్ణ వీరబాబు వెంకటేశ్వర్లు నరహరి రామయ్య ప్రసాదు మల్లేష్ ప్రసాదు రవి వెంకటేష్ బాలకృష్ణ పాల్గొన్నారు.

టీకా వికటించే మా కొడుకు చనిపోయాడు

నవతెలంగాణ-మద్దిరాల

టీకా మందు వికటిండంతోనే తన రెండు నెలల పదిహేను రోజుల కొడుకు మృతి చెందాడని మృతుడి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకెళ్తే...మండలకేంద్రానికి చెందిన రాంపాకా నాగరాజు, స్వరూప దంపతుల తెలిపిన వివరాల ప్రకారం తమ మొదటి సంతానం రెండు నెలల పదిహేను రోజుల పసి కందు చాలా ఆరోగ్యంగా వున్నాడు. గ్రామఏఎన్ఎంలు శుక్రవారం తన బాబుకు రెండవ డోస్ టీకా మందు వేయాలని తమ దగ్గరకు తీసుకు రావాలని చెప్పడంతో తాను తన కుమారున్ని తీసుకెళ్లి ఉదయం టీకా ఇప్పించానని ఆ తర్వాత బాబుకు జ్వరమొస్తే సిరప్ తాగించాలని చెప్పారని సాయంత్రం సమయంలో బాబుకు బాగా జ్వరం వచ్చిందని, వారిచ్చిన సిరప్ తాపినా జ్వరం ఎంతకు తగ్గలేదన్నారు. వెంటనే స్థానిక ఏఎన్ఎంకు సమాచారం ఇచ్చిన వారు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి స్థానిక ఆర్ఎంపీ దగ్గరకు తీసుకెళ్తే అప్పటికే బాబు మృతి చెందాడని చెప్పాడన్నారు. మా పండంటి బిడ్డ మృతి టీకా వికటించడంనే మృతి చెందాడని తల్లడిల్లుతున్న రోడించడం తో చుట్టుప్రక్కల వారు రోదించారు. ప్రభుత్వ వైద్యురాలు ఆశ్రితరెడ్డిని వివరణ కోరగా బాబుకు ఇది రెండవ డోస్ అని, గ్రామంలో వేరే నలుగురికి టీకా డోస్ వేశామన్నారు. ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్య రాలేదని, బాబుకు లోపల ఏవైనా ఆరోగ్య సమస్య ఉందో తెలియదని, ఏదేమైనా పండంటి బిడ్డ చనిపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు.



పాపయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

పాలకూరి పాపయ్య మృతి బాధాకరమని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. మండల పరిధిలోని నాగులపహడ్ గ్రామానికి చెందిన మండల విలేకరి పాలకురి రవి కుమార్ తాత పాలకురి పాపయ్య ఆదివారం రాత్రి మృతిచెందగా ఆయన మృతదేహానికి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడు కొండ జానకిరాములు, సర్పంచ్ రాయిలి లక్ష్మీశ్రీనివాస్, రాయి రమేష్, కందుకూరి నరేష్, పాలకూరి సత్యం, పాలకూరి యాదగిరి ఉన్నారు.



భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-మోతె

కోదాడకు మండలం నుండి ఎంపీపీ ముప్పాని ఆశాశ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరేందుకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని డేగబాబు ఫంక్షన్‌హాల్‌లో భారీఎత్తున ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పద్మావతి సమక్షంలో చేరారు. ఎంపీపీతో పాటు జెడ్పీటీసీ పందెలపల్లి పుల్లారావు, మాజీ సింగిల్ విండో సిరికొండ సర్వారం మాజీ చైర్మన్ లు నూకల మధుసూదన్ రెడ్డి మైనంపాటి గురువారెడ్డి చేరుతున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మాతృనాయక్ నాయకులు సామ చిన్న వెంకటరెడ్డి వివిధ గ్రామాల అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి మట్టి పెళ్లి రామ్మల్లు నాగమల్లయ్య పాల్గొన్నారు.

వెళ్లిరా.. బతుకమ్మ

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏపూర్ గ్రామంలో కోలాట ప్రదర్శనతో బతుకమ్మలను ఏటివద్ద ఉన్న ఘాట్ దగ్గరకు వెళ్లి సంప్రదాయాలతో పల్లెటూరి ఆట పాటలు తో ఆడి ఏటి లో బతుకమ్మను వదిలారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సానబోయిన రజిత సుధాకర్, ఎంపీటీసీ దామిడి మంజులశ్రీను, ఉపసర్పంచ్ అవిరె పద్మ అప్పయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మద్దిరాల: తెలంగాణ సాంప్రదాయ పండుగలలో అతి ముఖ్యమైన పండగ అయిన బతకమ్మ పండగను మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు, యువతులు, బాలికలు చిన్నాపెద్దా అనే తారతమ్యం లేకుండా ఘనంగా నిర్వహించుకున్నరు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో బతకమ్మను పేర్చి గ్రామ చెరువుల దగ్గర బతకమ్మ లను మహిళలందరూ ఒక్క దగ్గరా ఉంచి డీజే చప్పుళ్ళ మధ్య కోలాటం వేసుకుంటూ తెలంగాణ పల్లె బతకమ్మ పాటలను పాడుకుంటూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని మహిళలందరికీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు ఎస్ఏ రజాక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, సర్పంచులఫోరం అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డిలు వేర్వేరుగా శుభాకాంక్షలు తెలిపారు.

తిరుమలగిరి : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పట్టుగొమ్మగా నిలిచిన బతుకమ్మ ఉత్సవాల్లో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ నేడు తెలంగాణ వ్యాప్తంగా అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రతి ఊరిలోను పూల పండుగ సంబురాలు అంబరాన్ని తాకాయి. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలైన సంబరాలు నేడు సద్దుల బతుకమ్మతో ముగిశాయి. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ తిరుమలగిరి మండలంలోని ప్రతి ఊరిలో మరియు మున్సిపాలిటీకేంద్రంలోని పాత గ్రామంలో, కొమ్మినేని వీధిలో ఆడబిడ్డలందరూ అత్యంత సంతోషంగా బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే దేవతగా కొలిచే అరుదైన ఈ పండుగలో పేద, ధనిక తారతమ్యలు లేకుండా అన్ని వయసులవారు పాల్గొని రకరకాల పూలతో బంగారు బతుకమ్మలను పేర్చి సాంప్రదాయ పద్ధతిలో గౌరమ్మను పూజించారు. మహిళలు బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడి పాడారు. యువతులు, మహిళలు, చిన్నారులు దాండియా కోలాటలు ఆడారు. పల్లెలు పట్టణాలు పూలవనాన్ని తలపించాయి. మున్సిపల్ కేంద్రంలోని కొమ్మినేని వీధిలో మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్ తో పాటు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య సతీమణి ఇమ్మడి ఉమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాల కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్ కుమార్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, పాలెపు చంద్రశేఖర్, గుండా ఈశ్వరయ్య, శ్రీనివాస్, భాస్కర్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కందుకూరి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్



మద్దిరాలలో..



తిరుమలగిరిలో...

మోతె: మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళలు, యువతీ యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

చివ్వెంల: మండలవ్యాప్తంగా గ్రామగ్రామాన సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయనికి, ఆత్మ గౌరవనికి ప్రతీక బతుకమ్మ అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామపెద్దలు, గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి: సద్దుల బతుకమ్మ పండుగను తుంగతుర్తి మండలంలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఎనిమిది రోజులుగా బతుకమ్మలను పేర్చి గౌరమ్మ పూజలు చేసిన మహిళలు తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మను రంగురంగుల పూలతో పేర్చి తొమ్మిది రకాల సద్దులను నైవేద్యంగా పెట్టి సాయంత్రం బతుకమ్మలను తీసుకుని ఆయా గ్రామాలలోని చెరువుల వద్దకు చేరుకున్నారు. బతుకమ్మలన్నింటిని ఒక్క దగ్గర చేర్చి రకరకాల పాటలతో ఆటలతో గౌరమ్మను పూజించారు. సద్దుల బతుకమ్మతో పండుగ ఆదివారంతో ముగియనుండగా పట్టణాల నుండి నగరాల నుండి మహిళలు పెద్ద ఎత్తున గ్రామీణ ప్రాంతాలకు చేరుకున్నారు. తూర్పుగూడెం గ్రామంలో సూర్యాపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికయుగంధర్‌రావు సద్దుల బతుకమ్మను తమ ఇంటి నుండి తెచ్చి గ్రామ మహిళలతో కలిసి ఆటలు ఆడి పాటలు పాడారు.

పెన్‌పహాడ్: మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం మహిళలు ఘనంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి మహిళలందరూ ఒకచోట చేర్చి పాటలు పాడుతూ సంతోషంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకల్లో చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా పాల్గొన్నారు. మండలంలోని లింగాల గ్రామములో తెరాస నాయకురాలు గార్లపాటి స్వర్ణ శ్రీనివాసరెడ్డి, చిన్నగారకుంట తండా సర్పంచ్ శాలిభాయి, చీదేళ్ల గ్రామములో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు పరెడ్డి శోభావీరారెడ్డి, రకరకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మతో బతుకమ్మ ఆడారు.



మోతెలో...



నూతనకల్‌లో...



తుంగతుర్తిలో..



తిరుమలగిరిలో...



ఆత్మకూర్ఎస్‌లో..



తిరుమలగిరిలో..



డాక్టరేట్ పొందిన మహేష్‌రెడ్డికి ఘనసన్మానం

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని వెంకేపల్లి గ్రామానికి చెందిన మెట్టు మహేశ్వర్‌రెడ్డి భౌతికశాస్త్రంలో సోడియం బ్యాటరీస్ పైన పరిశోధనలు చేసినందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ వారు డాక్టరేట్‌ను అందజేశారు. ఆదివారం స్వగ్రామానికి చెందిన రెడ్డిసంఘం అధ్యక్షులు సైరెడ్డి వీరారెడ్డితో పాటు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీనిధి ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఘట్కేసర్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థి దశ నుండే తాము ఎంచుకున్న లక్ష్యసాధన కోసం కృషి చేసి నేను లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు సైరెడ్డి వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, కుడుముల శంభారెడ్డి, కుంట్లమోహన్‌రెడ్డి, పవన్‌రెడ్డి, చూడి మధుసూదన్‌రెడ్డి, కుంటరాంరెడ్డి, సాధు రామకృష్ణారెడ్డి, తీగల శంకర్‌రెడ్డి, రెడ్డిసంఘం సభ్యులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని కనకదుర్గమ్మ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఆలయాలలో పూజలు నిర్వహించుకోవడం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించుకోవడం సంతోషించ తగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్నాథరెడ్డి బెల్లంకొండ అమర్ కౌన్సిలర్ గుండా పని కుమారి ఎరగాని గురవయ్య, గుండా రామిరెడ్డి, బాచిమించ కొండయ్య, ఆలయ అర్చకులు నరహరి నాధుని రంగ భట్టాచార్యులు పాల్గొన్నారు.





మత్స్యకారుల సంక్షేమానికి పాటుపడాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

తెలంగాణ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి పాలకులు పాటుపడాలని మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం హుజూర్ నగర్‌లో మత్స్య కార్మిక సంఘం ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా నిర్వహించి మాట్లాడారు. మత్స్యకారుల అభివృద్ధికి, సంక్షేమానికి ప్రతి ఏడాది రూ.5 వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని కోరారు. జనాభా ప్రాతిపదికన మత్స్యకారులకు చట్ట సభల్లో సీట్లు కేటాయించాలని లేనట్లయితే మత్స్యకారుల సంక్షేమాన్ని విస్మరించిన పార్టీలను తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, మత్స్య శాఖ సభ్యులు చింతకాయల వెంకన్న, తోట ఎల్లయ్య, ములకలపల్లి వెంకటేశ్వర్లు, మామిడి వీరబాబు, బుడిగ కోటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
సోమవారం | అక్టోబర్ 23, 2023 | www.navatelangana.com

బతుకమ్మ,దసరా ఏర్పాట్లు పరిశీలన

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పురపాలక సంఘంలో ఆదివారం సద్దుల బతుకమ్మ దసరా పండుగ సందర్భంగా శ్రీ కనకదుర్గ ఆలయం వద్ద పట్టణ ప్రజల కొరకు ఆలయ ప్రాంగణం ముందు, ఆలయానికి వచ్చే భక్తులకు, అత్త కమ్మలు ఆడేందుకు వచ్చే మహిళలకు తగు ఏర్పాట్లని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వసపరి శంకరయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పుట్ట మల్లేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ బేతి రాములు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కొలుపుల హరినాథ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా వీరయ్య

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన జూకంటి వీరయ్యను కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శిగా ఆదివారం నియామకం అయ్యాడు. తన ఎన్నికకు సహకరించిన బీర్ల ఐలయ్యకు జిల్లా అధ్యక్షులు అన్నం సంజీవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు భూపతి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు బాల మల్లేశం,మాజీ సర్పంచ్ బక్కయ్య, సీతాల వీరయ్య, నరసింహులు, తిరుపతి, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

ఈసీ మార్గదర్శకాలు పకడ్బందీగా అమలు



● కలెక్టర్ హనుమంతుకే జెండగే

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కె జెండగే అధికారులకు సూచించారు. ఆదివారం నాడు ఆయన అధికారులతో సమావేశమై మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో మార్గదర్శకాలు తప్పక పాటించాలని, స్వాధీనం చేసుకున్నందుకు బంగారం, నగదును తనిఖీ బృందాలు జిల్లా ట్రెజరీ కార్యాలయంలో డిపాజిట్ చేయాలని తెలిపారు. నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేత్రస్థాయి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, సీజ్ చేస్తున్న నగదు, బంగారం వివరాలు ఎక్కడ అప్పీల్ చేయాల్సి ఉంటుంది అనే అంశాలను తెలియజేస్తూ సంబంధిత వ్యక్తులకు రశీదు తప్పనిసరిగా అందించాలని అన్నారు. సీజ్ చేసిన బంగారం, నగదు 10 లక్షల కంటే తక్కువైతే వెంటనే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ కు అప్పగించాలని, 10 లక్షల కంటే ఎక్కువ నగదు సీజ్ చేస్తే ఐటీ అధికారులకు అప్పగించాలని అన్నారు. సదరు నగదుపై వచ్చే అపీల్ లను సంబంధిత గ్రీవెన్స్ సెల్, ఐటీ అధికారులు పరిశీలించి నిబంధనలు, ఆధారాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంటి వద్దనే ఓటు వేసే విధానానికి సంబంధించి 80 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి, దివ్యాంగులకు ఫారం 12 డి పంపిణీ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు, భువనగిరి ఆర్డీవో అమరేందర్, నోడల్ అధికారులు, తహసిల్దారులు పాల్గొన్నారు.

అధికారులతో నిరంతర పర్యవేక్షణ:

ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులతో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు కలెక్టర్ హనుమంతు కె జెండాగే తెలిపారు. ఎన్నికల నిర్వహణపై ఈఆర్వోలు, ఏఈఆర్ వో లు వివి ప్యాడ్స్ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో రాండమైజేషన్ నిర్వహించినట్లు తెలిపారు.

జిల్లాలో ఓటర్ల వివరాలు:

భువనగిరి నియోజకవర్గం లో 2 లక్షల 6,833 మంది ఓటర్లు, ఆలేరు నియోజకవర్గంలో 2,20,638 ఓటర్లు ఉన్నట్లు, జిల్లాలో మొత్తం 566 పోలింగ్ కేంద్రాలు ఉండగా భువనగిరిలో 257 పోలింగ్ కేంద్రాలు, ఆలేరులో 39 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. రెండు కిలోమీటర్లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున ఏర్పాటు చేసినట్లు, ఎన్నికల సంఘం నిబంధనలకు పోలింగ్ స్టేషన్లోకి అనుకూలంగా జిల్లాలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు పంపిణీ చేసినట్లు, ఎన్నికల నిర్వహణకు 4,000 మంది సిబ్బంది అవసరమాలిని వారిని నియమించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

సీవిజిల్‌కు ఫిర్యాదు చేయవచ్చు:

ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వెంటనే సి విజిల్ యాప్ కు ఫిర్యాదు చేయవచ్చు అని, సి విజిల్ యాప్ ను ఈసీఐ అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఎన్నికల ప్రవర్తన నియమావలి ఉల్లంఘించిన వారిపై ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. డబ్బు మద్యం పంపిణీ తో పాటు ఇతర అంశాలపై ఆధారాలతో సహా యాప్లో అప్లోడ్ చేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం



కల్పించిందని, ఓటర్లు ఎవరు భయభ్రాంతులకు గురికాకుండా నేరపూరిత చర్యలకు పాల్పడితే వెంటనే ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే సి విజిల్ యాప్ లో ఒక క్లిక్ తో అప్లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, సి విజిల్ యాప్ జిల్లా ఎన్నికల అధికారి నియంత్రణలో ఉంటుందని మానిటరింగ్ సెల్లుకు నేరుగా చేరుతుందని, ఫిర్యాదు చేసిన ఐదు నిమిషాలలోనే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ఎం సీసీ, ఎఫ్ ఎస్ టి విచారణ చేసి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు నిమిషాల వ్యవధిలోని ఘటన స్థలానికి చేరుకొని క్షేత్రస్థాయి విచారణ చేసి, 30 నిమిషాల్లో నివేదిక జిల్లా అధికారికి పంపుతారని తెలిపారు. అనంతరం రిటర్నింగ్ అధికారి నివేదిక పరిశీలించి ఎన్నికల నియమాలు ఉల్లంఘించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ ఈ యాప్ను వినియోగించుకొని ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు అధికారులకు సహకరించాలని కోరారు.

ఓటు వేసే విధానంపై అవగాహన:

ఓటు నమోదు కార్యక్రమం తో పాటుగా ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అన్ని రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని, అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈవీఎం, వివి ప్యాట్ లపై మొబైల్ వాహనాల ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పించినట్లు ఇప్పటివరకు 4006 ప్రాంతంలో ఓటు వేసే విధానంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు, పోలింగ్ స్టేషన్ల వారిగా బ్లాక్ లేబుల్ అసిస్టెంట్ లను ఏర్పాటు చేసి ఓటర్ నమోదు తో ప్రతి ఒక్కరు ఓటింగ్ లో పాల్గొనేలా ప్రజలను చైతన్య తెచ్చేందుకు కృషి చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా (బిఎల్ఓ) లు బూత్ లెవెల్ ఆఫీసర్లు అందుబాటులో ఉంటారని , ఎలాంటి సందేహాలు ఉన్న బిఎల్ఓ లు, ఏ ఈ ఆర్ ఓ లు, ఈఆర్వోలు సందేహాలు నివృత్తి చేస్తారని, నూతనంగా ఓటు హక్కు పొందిన యువత ఓటింగ్ లో పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ:

ఓటర్ నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు విధిగా ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. కోటక్ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటును సద్వినియోగం చేసుకోవాలని. జిల్లాకు హెూల్సేల్ వచ్చి వెళ్లే వారితోపాటు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి నివాసం ఉంటున్న వారికి ఓటు హక్కు కల్పించినట్లు తెలిపారు. హెూటల్లో తుది జాబితా విడుదలైనప్పటికీ అదనంగా సప్లమెంటరీ జాబితాలో కొత్త ఓటర్లకు అవకాశం కల్పించినట్లు, జిల్లా వ్యాప్తంగా ఓటర్ల చేర్పులు మార్పులకు సంబంధించి 33 వేల 154 దరఖాస్తులు అందినట్లు, వాటిని పరిశీలించి ఓటర్ జాబితాలో చేర్చనున్నట్లు, జిల్లా వ్యాప్తంగా ఓటరు జాబితాలో పేరు లేదని ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

ఫ్రెండ్లీ పోలింగ్ స్టేషన్ లో ఏర్పాటు:

ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పిస్తూ, ఫ్రెండ్లీ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన సమాచారాన్ని అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు, దివ్యాంగులు వృద్ధులు గర్భిణీలకు నేరుగా పోలింగ్ కేంద్రంలోకి అనుమతిస్తున్నట్లు తెలిపారు. సంవత్సరాలు దాటిన వారికి ఇంటివద్దని ఓటు వేసి అవకాశం కల్పిస్తున్నట్లు వీరు ముందస్తుగానే సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఈనెల 30 వరకు ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చు:

18 సంవత్సరాలు నిండినవారు ఈనెల 30 వరకు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటు హక్కును ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి. ఫారం 6 ను దరఖాస్తు పూర్తి చేయాల్సి ఉంటుంది.

అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ



ఆలేరుటౌన్‌లో..

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం , మండలంలోని వివిధ గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండగ వేడుకలు ఆదివారం మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రంగురంగుల, తిరోక్క పూలు తంగేడు ,గునుగు,బంతి, చామంతి, జాజి, వివిధ రకాల పూలను సైజును బట్టి ఒక ప్లేట్లో గుమ్మడి ఆకులపై ఒక చోటికి తీసుకువచ్చి, పలు వరుసలుగా పేర్చి, శు ద్ధి చేసిన ఇంటిలో మహిళలు చాప వేసి పూలను బతుకమ్మగా ఆలేరు పట్టణం లోని మరియు మండలంలోని కొలనుపాక తో పాటు పలు గ్రామాలలో పూలు పేర్చి ముస్తాబు చేశారు. తొమ్మిది రోజులపాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు రోజు ఒక తిరుగా పేర్చి వాడవాడలా మహిళలు ఒకచోటకు చేరి బతుకమ్మ ఆడుతూ ప్రకృతిని



ఆత్మకూర్ (ఎం)లో..

కొలిచారు. వాడ వాడల మహిళలు అంతా ఒక వలయంగా చేరి బతుకమ్మ చుట్టూర , బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో, బంగారు బతుకమ్మ ఉయ్యాలో పోచమ్మ వాడ, ఆడి పాడారు. అనంతరం పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయం ముందు , పోచమ్మ వాడ , రంగనాయకుల వీధి, కుర్మా సంఘం , సంతోష్ మాత ఆలయం ముందు, బీసీ కాలనీ , సిల్క్ నగర్, శివాలయం, మార్కండేయ ఆలయం, సాయి గూడెం రామాలయం వద్ద, బహదూర్ పేట, మండలంలోని పలు గ్రామాలలో మహిళలు అందంగా ముస్తాబై ఎంగిలిపూల బతుకమ్మ పండుగ నిర్వహించారు. సమీప చెరువులలో , కుంటాలలో బతుకమ్మలను వదిలారు. అనంతరం పప్పు, బెల్లం నైవేద్యాన్ని ప్రసాదంగా పలువురికి పంపిణీ చేశారు. వివిధ గ్రామాల నుండి మహిళలు పూలను తీసుకువచ్చి ఆలేరు మార్కెట్లో, విక్రయించారు. వంద రూపాయల నుండి ,సుమారు 500 రూపాయల వరకు పూలను స్థానిక ప్రజలు కొనుగోలు చేశారు. ఇలుపుల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులపాటు పూలు అమ్మడం



రామన్నపేటలో..

ద్వారా గ్రామీణ మహిళలకు కలుగుతుంది.ఈకార్యక్రమంలో మండలం పట్టణంలోని పలువురు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎం):

సద్దుల బతుకమ్మ సందర్భంగా మండల వ్యాప్తంగా యువకులు అడవులకు వెళ్లి వివిధ రకాల పువ్వులను తమ ఇండ్లకు తీసుకురావడంతో వివిధ రకాల పూలతో మహిళలు అందంగా బతుకమ్మను పేర్చుకొని కొత్త బట్టలు ధరించి బతుకమ్మలను పట్టుకొని గ్రామాల్లోని చెరువుల, కూడలిలా బతుకమ్మలను పెట్టి బతుకమ్మ ఆటపాటలతో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం మండల వ్యాప్తంగా ప్రజలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రజా ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

రామన్నపేట:

రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో సద్దుల బతుకమ్మ



చౌటుప్పల్ రూరల్ లో..

సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆడి పాడారు. మహిళలు అంతా ఒక వలయంగా చేరి బతుకమ్మ చుట్టూ బతుకమ్మ పాటలతో చప్పట్లు వేస్తూ కన్నుల పండుగగా నిర్వహించారు.

చౌటుప్పల్ రూరల్:

హైదరాబాద్ కొత్తపేట పివిటి మార్కెట్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పివిటి మార్కెట్ మర్చంట్ కమిటీ అధ్యక్షులు కైరంకొండ ధనుంజయ సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు, పివిటి ఫౌండర్ కమిటీ కోశాధికారి [illegible] సత్యనారాయణ,ఉపధ్యక్షులు బొడ్డు శ్రీధర్, కార్యదర్శులు బ. [illegible] వనగిరి శ్రీనివాసులు,తడక కృష్ణ, కోశాధికారి చెరుకు బిక్షపతి,డైరెక్టర్లు బడుగు పెంటయ్య,మానుపూరి ప్రసాద్ కుమార్,రాపోలు సురేష్,పొట్ట రెడ్డయ్య,మడిచేటి పోచయ్య,భారత రాజేంద్ర ప్రసాద్,రచ్చ రాజు,పివిటి మార్కెట్ మేనేజర్ జెల్ల నరసింహ పలువురు వ్యాపారస్తులు,కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు



భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల..



ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామంలో 8వ రోజు ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు జరిగాయి. దుర్గాదేవి అవతారంలో హెూమం,పూజా కార్యక్రమాలు శ్రీశ్రీ భవానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మల్కాపురం మాజీ సర్పంచ్ ప్రముఖ ఆర్థికవేత్త పబ్బు రాజు గౌడ్,ఎస్ఎస్సి 1998-99 బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు

దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మర్యాల గ్రామంలో గాంధీ బొమ్మ వద్ద ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రులు ఉత్సవాలు భాగంగా ఆదివారం దుర్గామాత వద్ద మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ కుటుంబ సభ్యులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల విక్రాంత్ రెడ్డి, ఈదులకంటి సురేందర్ రెడ్డి, గంగిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గట్టు శ్రీహరి, మిట్టు, నాగరాజు గుప్తా, నవీన్ రెడ్డి, మల్లికార్జున్, రాజిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా మారయ్య

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామ కాంగ్రెస్ నూతన గ్రామశాఖ అధ్యక్షుడిగా మోటే మారయ్యతోపాటూ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా బాలగొని క్రిష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బండ సంతోష్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా కొండగడప శంకరయ్య, కోశాధికారిగా కోణాల మధు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక రమేష్, నాయకులు గురజాల అంజిరెడ్డి, గోపగోని సహదేవ్, గోపగోని మల్లయ్య, గురజాల మహేష్ రెడ్డి, కోణాల మధు, కల్లూరి శివ, కప్పల రవి, బెల్లి నరసింహ పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేర్ పురపాలక సంఘం బహదూర్ పేటలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం ఆపార్టీ 6వ వార్డు అధ్యక్షులు వస్పరి బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆలేరు బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ రాయపురం నరసింహులు హజరై మాట్లాడారు. రానున్న శాసనసభ ఎన్నికలలో గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుండే సంపత్, పత్తి వెంకటేష్, పీఏసిఎస్ డైరెక్టర్ కుల్ల సిద్దులు, జంపాల దశరథ, వార్డు అధ్యక్షులు వస్పరి. బాలయ్య, వార్డు యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, పట్టణ యూత్ అధ్యక్షులు పూల శ్రవణ్, ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకటేష్, మహేందర్ రెడ్డి, పల్లె నర్సయ్య, ఎల్లేష్, బాలనర్సయ్య, యాదగిరి, నర్సయ్య, సురేష్, కృష్ణ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్ తో సహా పలువురు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, పట్టణ అధ్యక్షులు పోతరాజు సాయికుమార్, ప్రధాన కార్యదర్శి జాడ సంతోష్ కుమార్, ఎంపీటీసీ గొరిగే నరసింహ, నాయకులు బందెల రాములు, గోదాసు ప్రవీణ్ పాల్గొన్నారు.



షహీద్ అశ్వాఖుల్లా జయంతి

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో దేశ కోసం ఉరి కంబాన్ని ముద్దాడిని స్వతంత్ర సమరయోధుడు షహీద్ అశ్వాఖుల్లా ఖాన్ జయంతి సందర్భంగా స్థానిక బాబు జగజ్జీవన్ రాం విగ్రహం వద్ద పూలతో ఘన నివాళులు అర్పించారు.



వైభవంగా బీరప్ప పండుగ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పెద్ద కొండూరు గ్రామంలో యాదవులు కొంగుబంగారంగా కొలిచే బీరప్ప కామరతి బుగ్గ పోచమ్మ బోనాలు ఆదివారం వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ సభ యాదాద్రిభువనగిరి జిల్లా కార్యనిర్వక అధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవ్,సింగిల్ విండో డైరెక్టర్ గుండెబోయిన రూపమ్మమల్లేష్ యాదవ్,గుండెబోయిన ఇస్తారి యాదవ్,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాక రమేష్ యాదవ్, కిష్టయ్య, సత్తయ్య వెంకటేష్ లింగయ్య, మల్లయ్య, మహేష్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-రాజపేట



రాజాపేట పట్టణ కేంద్రానికి చెందిన తాళ్లపల్లి పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది వారి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ ప్రోప్రైటర్ నేమిల కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, డి. రాజు, టీ.రాజు శ్రీశైలం, ప్రసాద్, ప్రవీణ్, చిన్న ప్రసాద్ కుటుంబ సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

రమేశ్వరంలో కొనసాగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో గల శివశక్తి శిరిడి సాయి అనుగ్రహ మహాపీఠం రమేశ్వరంలో ఆదివారం ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రమణానంద మహర్షి మాట్లాడుతూ ఆధ్యాత్మిక శాంతి కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ రీజియన్
సోమవారం | అక్టోబర్ 23,2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన 150 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ ఆదివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్దిరాజు పెద్దమ్మ సంఘం అధ్యక్షుడు పిట్టల సాయిలు, ఉపాధ్యక్షుడు పెద్ద సిద్ధులు, కార్యదర్శి తమ్మలి దశరథ, సహాయ కార్యదర్శి తమ్మలి కపిల్, కోశాధికారి ఉచ్చంతల స్వామి, తమ్మలి గోవర్ధన్ ఏ మల్లయ్య పిట్టల కిష్టమూర్తి పిట్టల బత్తెం సిద్ధులు



సత్యనారాయణ మిగతా సభ్యులు మరియు కలకుంట్ల సంపత్ కొన్నే శేఖర్ కొమ్ము భిక్షపతి కలకుట్ల అంజయ్య కొన్నే వెంకటేశం కలకుట్ల అశోక్ కలకుట్ల రాజు కొన్నే భాస్కర్ లు చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, బల్ల యదేష్, కాలే సుమలత, నగేష్, రాజు పాల్గొన్నారు.

కారు గుర్తుపై ఓటేసి మళ్లీ గెలిపించండి

- ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తిలింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కారు గుర్తుపై ఓటు వేసి మళ్లీ గెలిపించండి.. అభివృద్ధి పరుగులు తీస్తుందని ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి నకిరేకల్ చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు.ఆదివారం నార్కట్‌పల్లి పట్టణకేంద్రంలోని 1,2,3,4,5వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతుందని మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి,ఎంపీటీసీలు ముత్తయ్య ,దుబ్బాక పావని శ్రీధర్, చెర్వుగట్టు సర్పంచ్ మల్లబాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ నియోజకవర్గవ్యాప్తంగా..

హస్తంకు పెరుగుతున్న ఆదరణ



నవతెలంగాణ-చిట్యాల

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రతి పేదవాడి సమస్య తీరుతుందని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు.చిట్యాల మండలం తాళ్లవెల్లంల,వెంబావి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వడ్డేపల్లి శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వేముల మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో చేసిన అభివృద్ధి శూన్యమని పథకాల పేరు మీద కమిషన్లు రాబట్టుకోవడం తప్ప అభివృద్ధి మీద శ్రద్ధ లేదు అని ఎదవ చేశారు. ఎక్కడ చూసినా గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు.ఈ సమస్యలు అన్ని తీరాలంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఇప్పటివరకు కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన ఇండ్లే దిక్కు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుచేసి ప్రతి పేదవాడికి ఆపన్న హస్తము అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు.,ప్రతి మహిళకు బస్సులో ఉచిత ప్రయాణ అవకాశం ఇస్తుంది. రైతులకి రుణమాఫీ, రైతు బంధు కౌలు రైతులకు కూడా ఇస్తథి, గ్రూప్ 1 పరీక్ష రద్దు అవడం, వాయిదాలు పడడం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్క సమస్యకి పరిష్కారం వస్తుందన్నారు.ఉపాధి హామీ చట్టాన్ని బ్యాంకుల జాతీయం చేసింది కాంగ్రెస్ అన్నారు.కచ్చితంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ గెలుపునకు కోసం కృషిచేయాలన్నారు.గ్రామంలో పుట్టి పెరిగి బయట స్థిరపడి మంచి స్థాయిలో ఉన్నా కూడా గ్రామంకు ఏదో ఒక మంచి పని చేయాలని తపనపడేవారు వడ్డేపల్లి శ్రీశైలం అని మరొకరు దుబ్బాక అమరేందర్ రెడ్డి అమెరికాలో స్థిరపడి కూడా సొంత గ్రామానికి ఏదో చేయాలి గ్రామాన్ని అభివృద్ధి పరచాలని తపనతో ఎప్పుడు ఎల్లవేళల గ్రామ గురించి ఆలోచించేవారని అన్నారు. ఇలాంటివారు గ్రామానికి ఒక్కరూ. ఉన్న చాలు అన్ని గ్రామాలకు మహర్దశ పడుతుందని అన్నారు. గ్రామంలో అధికార పార్టీకి చెందిన చెందిన 100 మంది కార్యకర్తలు నాయకులు రాజీనామా చేసి వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారన్నారు.పార్టీలో చేరిన వారిలో ముఖ్యులు మాజీ సర్పంచ్ వడ్డేపల్లి శ్రీశైలం, సర్పంచ్ జనగాం రవీందర్, ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య, వెంబావి గ్రామ సర్పంచ్ అద్దెల నర్సిరెడ్డి,అద్దెల లింగారెడ్డి, ఓర్సు శ్రీరాములు రూపని వెంకటయ్య చేరారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక అమరేందర్‌రెడ్డి, కాటం వెంకన్న గుడిపాటి లక్ష్మీనర్సింహ, దుబ్బాక రజనీకాంత్‌రెడ్డి, ఎద్దులపురి కృష్ణ,ఏర్పుల పరమేశం, ఏనుగు రఘుమారెడ్డి,నీలకంఠం నరేష్, మెట్టు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల కోసమే పార్టీలు మారుతున్నాం

- మద్దతు ఇస్తానంటే ఒప్పుకోని కాంగ్రెస్ పెద్దలు
- ఇష్టం లేకున్నా కారు ఎక్కుతున్న ఉద్యమకారులు
- కారును వదిలిహస్తాన్ని అందుకుంటున్న మరికొందరు

నవతెలంగాణ-భువనగిరి

ఊరంతా ఒకదారైతే.. ఉలిపిరి కట్టేది ఇంకోదారి అన్నట్టు ఉమ్మడి నల్గొండ ఉమ్మడి జిల్లాలోని వివిధ పార్టీ నాయకులు ఒక పార్టీ నుండి మరొక పార్టీకి మారుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న 12 స్థానాలలో నువ్వా నేనా అన్న చందంగా పోటీ నెలకొనడంతో టికెట్లు ఆశించిన వారు, ఆశిస్తున్న వారు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్న వారు జంపు జలానీలు అవుతున్నారు. మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు టీడీపీలో రాజకీయ ప్రవేశం చేసి విద్యుత్ శాఖ మంత్రిగా, పర్యాటక శాఖ మంత్రిగా పలు పదవులు పొందారు. ఆ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏమైందో ఏమో కానీ మళ్లీ బీజేపీలో చేరారు. దళిత బంధు సమయంలో కేసీఆర్ మోత్కుపల్లి పరామర్శించి టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. అక్కడ తగిన ప్రాధాన్యత లేదని ఇటీవల రాంరాం చెప్పి కాంగ్రెస్ పడవ ఎక్కడానికి ముందుకు వచ్చారు. ఇప్పటివరకు ఆ పార్టీ అతన్ని మందలించలేదు. మద్దతు ఇస్తానంటే కాంగ్రెస్ పెద్దలు తీసుకోవడం లేదని బహిరంగంగానే మోత్కుపల్లి నరసింహులు ఆరోపించారు. మాజీ డిసిసి అధ్యక్షులుగా ఉన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి రెండు నెలల క్రితం కోమటిరెడ్డి బాధలు తట్టుకోలేక, కాంగ్రెస్ పార్టీ నాశనానికి కోమటిరెడ్డి కారణమని బహిరంగ విమర్శలు చేస్తూ బీఆర్ఎస్‌లో చేరారు. సర్వే ఫలితాలు అధికంగా కుంభముకు అనుకూలంగా రావడంతో తిరిగి నెల రోజుల్లోనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి టిఆర్ఎస్ నుండి టికెట్ ఆశించి బంగపడి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తక్కువ ఓట్లతో ఓడిపోయారు. వైయస్సార్ సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. వైయస్సార్ మృతి చెందడంతో, వైఎస్ఆర్సిపి అనంతరం బిజెపిలో చేరారు. ఇటీవల తిరిగి కాంగ్రెస్లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడ్డు తగిలిన రేవంత్ రెడ్డి సహకారంతో పార్టీలో చేరారు. అక్కడ ఉండలేక తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి 2014లో టికెట్ రాకపోవడంతో కాంగ్రెస్ నుండి బయటకు వచ్చి బిఆర్ఎస్ లో చేరారు. ఇటీవల కాంగ్రెస్ అనుకూలంగా ప్రసంగాలు చేసి కోమటిరెడ్డి అడ్డు రావడంతో తిరిగి బీఆర్ఎస్ కండువా కప్పుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభలో పాల్గొని ఇక్కడ ప్రజలను ఆశ్చర్య చేశారు నల్గొండ జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ చెరుకు సుధాకర్ గతంలో కేసీఆర్ ఆధ్వర్యంలో పనిచేసే ఆర్థిక ఉన్న వారికే కాంగ్రెస్లో ప్రాధాన్యత ఇస్తున్నారని బిసి నాయకుడు మధు గ్యాస్ లాంటి వారిని అవమానిస్తున్నారని ఆరోపిస్తూ రెండు రోజులకి టిఆర్ఎస్ లో చేరారు ఇదే తరహాలో కోదాడ నుండి మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం బాబు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు బి ఆర్ ఎస్ కు రాజీనామా చేసి మూకుమ్మడిగా కాంగ్రెస్ లో చేరారు. కాంగ్రెస్ ప్రోటోకాల్ అధికారి గూడూరు నారాయణరెడ్డి బిజెపి తీర్థం పుచ్చుకొని ఆ పార్టీ నుండి పోటీ చేయనున్నారు. వీరేగాక జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు రాత్రి రాత్రి ఒక పార్టీ నుండి ఇంకొక పార్టీకి పార్టీ ఫిరాయింపులు చేస్తున్నారు ఆయా పార్టీలో ఉన్న అసంతృప్తివాదులు వేరే పార్టీలో చేరకుండా బుజ్జగింపులు, తాయిలాలు ప్రకటిస్తున్నారు. భువనగిరి ఆలేరు నియోజకవర్గంలోని వివిధ పార్టీల కౌన్సిలర్లను వేలంపాట మాదిరిగా డబ్బులు చెల్లిస్తూ పార్టీలో చేర్చుకుంటున్నారు. సిద్ధాంతాలు విధానాలు ప్రస్తుతం ఇది నియోజకవర్గాల్లో పనిచేయడం లేదు.



జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆయుధ, వాహన పూజలు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

విజయదశమి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరువున శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయదశమి అందరికీ అన్ని రంగాలలో విజయం చేకూర్చాలనిఎస్పీ కె.అపూర్వరావు ఆకాంక్షించారు.జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆర్మడు రిజర్వ్ విభాగంలో ఆయుధపూజ, వాహనపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి కలిగి ఉంటుందని, అలాంటి విజయాలను చేకూర్చే విజయదశమి పర్వదినోత్సవం అందరికి సుఖ సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు.పోలీస్ శాఖలో ప్రతి అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని అన్నారు. అనంతరం ఎం.టి. విభాగం వద్ద వాహనాల పూజ నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఏఆర్ అదనపు ఎస్పీ కె.హనుమంతరావు, నల్గొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి,ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సంతోష్,హరిబాబు, ఆర్ఎస్ఐలు కల్యాణ్‌రాజ్, రాజీవ్, రాహుల్, సాయిరామ్ సిబ్బంది పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ పార్టీ ఉదయ్ పూర్ డిక్లరేషన్ అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో నిర్వహించిన కాంగ్రెస్ ప్లీనరీలో ప్రతి పార్లమెంట్ పరిధిలో బీసీలకు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయిస్తామని తీర్మానం చేసిన కాంగ్రెస్ పెద్దలు,వారు చేసిన తీర్మానం కూడా అమలు చేసే పరిస్థితిలో లేకపోవడం చూస్తే కాంగ్రెస్‌లో బీసీలకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు.జెండా మోసిన బీసీలను కాదని, డబ్బు సంచులు ఉన్న వాళ్లకు, పార్టీ మారిన వాళ్లను, టికెట్ కోసం దరఖాస్తు చేయని వాళ్లకు టికెట్లు ఇచ్చి బీసీ నాయకులకు మాత్రం మొండి చేయి చూపిస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,జానపాటి రవి,గూడపూరి సత్యనారాయణ, పాపని సాయిరాం నాగరాజు రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో పోలీస్ కుటుంబ సభ్యుల అధ్వర్యంలో ఆదివారం సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ అపూర్వరావ్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ విశిష్టతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు పోలీస్ కుటుంబ సభ్యులకు, కృతజ్ఞతలు తెలియజేస్తూ విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ప్రధాన వేడుకగా నిలిచింది. మైదానానికి మహిళలు అలంకరించుకున్న రకరకాల పూలతో బతుకమ్మలను అలంకరించి మైదానానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, మునిసిపల్ మాజీ చైర్మన్ తిరునగరి నాగలక్ష్మి భార్గవ్, కౌన్సిలర్లు కొమ్మన నాగలక్ష్మి, దుర్గా అమృతం సత్యం పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లు పూర్తయినా పంపిణీ చేయకపోవడం ఆంతర్యమేంటి?

- కాంగ్రెస్ నకిరేకల్ అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-చిట్యాల

నకిరేకల్ నియోజకవర్గంలో నాలుగున్నరేండ్లలో జరిగిన అభివృద్ధి ఏం లేదని, డబుల్ బెడ్రూం ఇళ్ల పూర్తయినా ఎందుకు పంపిణీ చేయడం లేదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో శనివారం సాయంత్రం ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని మాట్లాడారు.బీఆర్ఎస్ పార్టీ 2వ సారీ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి శూన్యమని తెలిపారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మంజూరు చేసిన ప్రాజెక్టు పనులు ఇంకా పూర్తిగా పోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.అన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టారని ఇప్పటివరకు నాపై 8 కేసులు పెట్టారని, అయినా భయపడే ప్రసక్తే లేదన్నారు.నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతవరకైనా వెళ్తానని తెలిపారు.ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో పలు గ్రామాలలో డబుల్ బెడ్ రూములకు శంకుస్థాపన చేసి దాదాపు పూర్తయిన ఇండ్లను పంపిణీ చేయకపోవడం ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.నియోజకవర్గంలో 110 స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు ఒక కోటి 20 లక్షల రూపాయలు నా సొంత డబ్బులతో జీతాలు ఇచ్చానన్నారు.కరోనా సమయంలో ప్రజలు భయభ్రాంతుల్లో ఉన్నప్పుడు నేనున్నా అనే భరోసా కల్పించి, దాదాపు 211 మంది అంత్యక్రియలలో పాల్గొని పాడే పట్టడం జరిగింది. 8వేల మందికి సహాయ సహకారాలు అందించానన్నారు.ఇప్పటివరకు పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాలువలకు రూ.285 కోట్లతో ఇరిగేషన్ మంత్రితో ఆరోజు శంకుస్థాపన చేసిన పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.వచ్చేసార్వత్రిక



ఎన్నికల్లో నకిరేకల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరి తీరుతుందని, కాంగ్రెస్ గెలుపుతో మన బతుకులు మారతాయని, ఎప్పటికీ కూడా ప్రజాసేవలోనే ఉంటానని, కాంగ్రెస్ పార్టీ కి ఓటేసి ఆదరించి ఆశీర్వదించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరికలు

అనంతరం వివిధ పార్టీల నుండి 500ల మందికి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ముఖ్యులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నర్రా మోహన్‌రెడ్డి ,గ్రామ సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సాగర్ల నరేష్,వార్డు సభ్యులు నాయకులు తదితరులు కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో గుడిపాటి లక్ష్మీనర్సింహ, కాటం వెంకటేశం, మేడి శ్రీనివాస్, దూదిమెట్ల సత్తయ్య, ఆవుల యాదయ్య, పల్లపు భీమయ్య, కప్పల అనూష,శేఖర్, మునుగోటి భాగ్యలక్ష్మి సిరిపంగి భాగ్య యాదగిరి, మేడి వీర స్వామి, పల్లపు రాములు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం
- బీఆర్ఎస్ నుంచి భారీగా కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సోనియాగాంధీ ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లో కి రావడం ఖాయం అని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల పరిధిలోని నార్కట్ పల్లి అమ్మనబోలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ ను పట్టం కట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు..

మండలపరిధిలోని అక్కనపల్లి, అమ్మనబోలు గ్రామాలకు చెందిన 200 మంది బిఆర్ఎస్ వైసి పి కార్యకర్తలు కాంగ్రెస్ లో



చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నకరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పార్టీ కండువాప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అపార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పీటీసీ సత్తయ్య, గ్రామ ఎంపీటీసీ కొంపల్లి సైదులు తొండ్లయి సర్పంచ్ కొండయ్య కవితలు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో అక్రమ మద్యం పట్టివేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని రైల్వేస్టేషన్లో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని రైల్వే పోలీసులు పట్టుకున్నారు. గుంటూరుకు చెందిన జిల్లాలోని నకిరేకల్ మండలానికి చెందిన నెల్లూరు వంశీకృష్ణ, అదే గ్రామానికి చెందిన గోగుల అవినాష్ లు మూడు బ్యాగుల్లో ఆంధ్ర ప్రాంతానికి మద్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. రైల్వే స్టేషన్లో అనుమానస్పదంగా కనబడగా అదుపులోకి తీసుకొని విచారించగా వారి బ్యాగులో 46 బీరు బాటిల్లు, ఐదు మద్యం బాటిళ్ల స్వాధీన బతుకుతున్నట్లు రైల్వే ఎస్ఐ సాలకమ్మ తెలిపారు. దీని విలువ 11,280 రూపాయలు ఉంటుందని తెలిపారు మిర్యాల గూడ నుండి ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు అట్టి మద్యాన్ని ఎక్సైజ్ ఎస్ఐ రామకృష్ణకు అప్పజెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎస్ హుస్సేన్,కానిస్టేబుల్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలహక్కుల కోసం పోరాడిన యోధుడు కోమురంభీం

- **బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దశరథ్‌నాయక్**

మిర్యాలగూడ:అటవీలో నివాసించే ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమించిన వీరయోధుడు కొమురం భీమ్ అని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరథ్‌నాయక్ అన్నారు.కొమురం భీం జయంతి సందర్భంగా స్థానిక అమరవీరుల స్థూపం వద్ద అయన చిత్రపటానికి పూలాదండ వేసి నివాళులర్పించి మాట్లాడారు.ఎటువంటి హక్కులు లేని ఆదివాసులకు వెన్నంటి ఉండి పోరాడిన గొప్ప వ్యక్తి అని అన్నారు. నేటి యువతకు కొమురం భీమ్ పోరాట పటిమ స్ఫూర్తిదాయకమని చెప్పారు.హక్కుల కోసం ఆదివాసులను మెల్కొలిపి చైతన్యం పర్చి ఉద్యమంలో వారిని భాగస్వామ్యం చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమాజిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరాజు జయరాజు, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య,మాడ్గుల శ్రీనివాస్,కొత్తపల్లి బాబురావు ,బీసీ సంఘం నాయకులు తీరందాసు విష్ణు,అహ్మద్‌ఖాన్, రావిరాల అంజయ్య, సైదానాయక్, కిషన్,భిక్షం తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీలో చేరికలు

నవతెలంగాణ-చివ్వెంల



మండలంలోని సూర్యా నాయక్‌తండా, మున్యానా యక్‌తండా,చివ్వెంల, చందు పట్ల, గ్రామాలకు చెందిన సుమారు 300 మంది బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు.వారికి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజన బిడ్డలందరూ ఏకమై బీఎస్పీని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సురేష్,చింతకాయల జానయ్య,ధరావత్ వీరన్న, రమేష్, గోపాల్, రామచంద్ర, సుంకరబోయిన రాజు, గడ్డం సైదులు తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నియోజకవర్గంలో మారుతున్న సమీకరణాలు

- **గులాబీ క్యాంపు రాజకీయాలు**
- **భగత్ వర్గం సర్పంచులకు హైదరాబాద్‌లో కేటీఆర్ సమక్షంలో కౌన్సెలింగ్**
- **అధికారపార్టీలో అసంతృప్తి జ్వాలలు**
- **కాంగ్రెస్‌ను వీడిన వారంతా తిరిగి సొంత గూటికి చేరుతున్న వైనం**
- **నియోజకవర్గంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు**

నవతెలంగాణ-పెద్దవూర





తెలంగాణలో రాజకీయం మారుతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కర్ణాటక ఫలితాల తర్వాత ఇక్కడ మార్పు మొదలైంది.కర్నాటకలో కాంగ్రెస్‌లో భారీ విజయం సాధించడంతో రాష్ట్ర పరిస్థితితో పాటు సాగర్ నియోజకవర్గ పరిస్థితి మారిపోయింది. అధికార బీఆర్ఎస్‌ను బలంగా ఢీకొనే పార్టీ కాంగ్రెస్ పార్టీనే అని విశ్లేషణలు జోరందుకున్నాయి.ఎలాగైనా పార్టీని ఆధికారంలోకి తేవాలన్న తలంపుతో భేషజాలను పక్కనపెట్టి పార్టీని వీడిన వాళ్లంతా తిరిగి రావాలని జానారెడ్డి వ్యూహాత్మకంగా పిలుపునిచ్చారు.అంతేగాక నోముల భగత్ పై ఉన్న అసంతృప్తి కాంగ్రెస్‌కు కలిసొచ్చింది.గతంలో కాంగ్రెస్‌ను వీడిన నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు.అప్పటినుం చి నియోజకవర్గం కాంగ్రెస్ చేరికలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి.ముఖ్యంగా పార్టీని వీడిపోయిన ముఖ్య నేతలు అందరూ ఒక్కటవుతున్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో కర్నాటక మాదిరిగానే తెలంగాణలోనూ ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉందని అదంతా కాంగ్రెస్‌వైపే మొగ్గుతుందని చాలామంది కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.

సాగార్జునసాగర్‌లో ఖాళీ అవుతున్న బీఆర్ఎస్

నాగార్జునసాగర్‌లో సమీకరణాలు మారుతున్నాయి.జయవీర్‌రెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ కర్ణాటక తరహా వ్యూహాలకు పదునుపెట్టి పార్టీని వీడిన నాయకులను తిరిగి పార్టీలోకి రప్పించడం. ఉన్న నాయకులకు పార్టీ వ్యవహారాలలో సముచిత స్థానం ఇవ్వడం. ఎన్నికల ప్రణాళికకు తదితర కార్యక్రమాల అమలుకు కమిటీలు వేసి క్షేత్రస్థాయి నుంచి శ్రేణులను బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలు పెద్దాయిన జానారెడ్డి చేపడుతుండడంతో గతం లో బీఆర్ఎస్‌ను వీడిన వారంతా తిరిగి కాంగ్రెస్‌లో చేరిపోతున్నారు.

ఎమ్మెల్యే భగత్‌కు ఒకవైపు వర్గపోరు,మరోవైపు వ్యతిరేకత, బీసీబంధు, దళితబంధు, గృహలక్ష్మి వంటి పథకాలు తమ వర్గం వారికే ఇచ్చారని ఆరోపణలు వస్తున్నాయి.అంతే గాక ఆయన ఒకే వర్గానికే సముచిత స్థానం ఇస్తున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి.అయితే వాటిని కాంగ్రెస్ క్యాచ్ చేస్తూ ప్రజల్లోకి వెళ్తూ సోనియాగాంధీ ప్రకటించి ఆరు డిక్లరేషన్లు ప్రజల్లోకి తీసుకెళు తున్నారు. అలాగే రెండు లక్షలు రుణమాఫీ ఏకకాలం లో మాఫీ చేస్తామని చెపుతున్నారు. దాంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ గ్రాఫ్ రోజు రోజుకు పెరుగుతుంది.ఇప్పటికే పెద్దవూరలో 05 మంది సర్పంచులు,02 ఎంపీటీసీలతో పాటు 2000 మంది కార్యకర్తలు, అనుముల మండలంలో మలిగిరెడ్డి లింగారెడ్డి సారధ్యం లో కొంతమంది సర్పంచులు,ఎంపీటిసిలు తో పాటు దాదాపు5000 మంది కార్యకర్తలు, తిరుమలగిరిసాగర్‌లో సర్పంచులు,04గురు ఎంపీటీసీలతో పాటు 1000 మందికి పైగా కార్యకర్తలు, నిడమనూరు, త్రిపురారం, మండలాలలో సర్పంచులు, ఎంపీటీసీలు వేలాది మంది కార్యకర్తలు, గుర్రం పూడ్ మండలంలో జెడ్పీటీసీ గాలి రవికుమార్ ఆధ్వర్యంలో సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు 5000 మంది పైగా బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు.దీంతో నియోజకవర్గంలో బీఆర్ఎస్ అంతా ఖాళీ అవుతుందనే చెప్పుకోవచ్చు.అధికార పార్టీలో ఉన్న అసమ్మతి నాయకుల చేరికపై దృష్టి సారించడంలాంటి పదునైన వ్యూహలతో కాంగ్రెస్ కాస్త దూకుడుగానే వ్యవహరిస్తోందనే చెప్పాలి. ఆధికార పార్టీ నుంచి బహిష్కరించిన నాయకుల చేరిక దాదాపు ఖాయమైన నేపథ్యంలో కాంగ్రెస్‌లో కొత్త జోష్ వచ్చింది.నియోజకవర్గం లో ఒక వర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. భగత్ వర్గం కూడా పార్టీని వీడుతున్నట్లు తెలుసుకున్న అధిష్టానం ఈ నెల 20న సర్పంచులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలను, ద్వితీయ శ్రేణి నాయకులను హైదరాబాద్ కు పిలిపించుకొని వారికీ కేటీఆర్, హరీష్‌రావు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.అయితే ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ కౌన్సెలింగ్ పొందిన అధికారపార్టీ నాయకులు మరీ అదే పార్టీలోనే వుంటారా లేక పార్టీ మారుతారా అనే విషయంలో భగత్‌వర్గం సమాలోచనలో పడింది. ఏదిఏమైనా సాగర్‌లో కాంగ్రెస్‌కు అనుకూలంగా పవనాలు వీస్తున్నట్లు నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది.కానీ ఈ అసెంబ్లీ ఎన్నికలో నియోజకవర్గం ప్రజలు ఎవరికీ పట్టం కట్టానున్నారో వేచి చూడాల్సిందే..!

రాజకీయ ప్రకటనలపై ఎంసీఎంసీ కమిటీ పకడ్బందీగా పర్యవేక్షించాలి

- **సోషల్ మీడియా ప్రకటనలపై ప్రత్యేక దృష్టి**
- **జిల్లా ఎన్నికల అధికారి ఆర్‌వీ.కర్ణన్**

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



ఎన్నికల ప్రవర్తన నియావళిని పకడ్బందీగా అమలు చేయడంలో భాగంగా వివిధ మాధ్యమాల ద్వారా ప్రసారమయ్యే ప్రకటనలను నిరంతరం పర్యవేక్షిస్తూ,లోకల్ ప్రచారం కోసం అవసరమయ్యే అనుమతులను జిల్లా మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటి(ఎంసీఎంసీ) జారీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్,ఎంసీఎంసీ కమిటీ చైర్మెన్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు.ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) సమావేశం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించి సమీక్షించారు.ఈ కమిటీ సభ్యులు నిరంతరం వివిధ వార్తాపత్రికలు, టెలివిజన్, ఇతర ప్రసారమాధ్యామాల ద్వారా ప్రసారమయ్యే చెల్లింపు వార్తలు, రాజకీయ ప్రకటనలను తనిఖీ చేయడంతో పాటు ప్రసారాలు, ప్రకటనలు వచ్చినట్లయితే ఎప్పటికప్పుడు వాటికి సంబంధించిన నివేదికలను రూపొందించి ఎన్నికల అధికారులకు పంపించాలని సూచించారు.ఎలక్ట్రానిక్ మీడియా, లోకల్‌కేబుల్ ఛానల్ లు,సోషల్ మీడియా,వాట్సప్ ఛానల్,ఈ పేపర్ లలో ఇతర ప్రసార మాధ్యమాలలో రాజకీయ ప్రకటనలు మానిటరింగ్ చేయాలని,అనుమతి లేకుండా ప్రకటనలు ప్రసారం చేస్తే రిటర్నింగ్ అధికారికి తెలిపి నోటీస్ జారీ చేయాలని అన్నారు.సోషల్ మీడియాలో ద్వేషపూరిత ప్రసంగాలు,మత, కులాలపరంగా రెచ్చ గొట్టే పోస్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, సోషల్ మీడియా టీమ్‌ను ఆదేశించారు.మోడల్ కోడ్ ఉల్లంఘించే లా ప్రకటనలు,పోస్టులపై రిటర్నింగ్ అధికారి ద్వారా నోటీస్ జారీ చేసి చర్య లు తీసుకోవాలని ఆదేశించారు. సోషల్ మీడియా లో వచ్చే అసత్య ప్రచారాలు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకురావాలని,సరైన సమాచారాన్ని ప్రజలకు తెలియచేయాలని సూచించారు.పోస్టర్ లు,కర పత్రాలు ప్రజా ప్రాతినిధ్య చట్టం ఎన్నికల నిబంధనల కు లోబడి ప్రచురణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంసీఎంసీ సభ్యులు అదనపు కలెక్టర్ రెవెన్యూ జె.శ్రీనివాస్,కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర రావు,డీపీఆర్ఓ శ్రీనివాస్,డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి,సీనియర్ పాత్రికేయులు శేషా చార్యులు,మీడియా నోడల్ అధికారి జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం కోటేశ్వరరావు,ఎంసీఎంసీ పర్యవేక్షక అధికారి, మార్కెటింగ్ అధికారి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు అభ్యర్థులు దొరకడం లేదు

- **ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

నవతెలంగాణ-దేవరకొండ



కాంగ్రెస్,బీజేపీలకు అభ్యర్థుల దొరకడం లేదని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో చందంపేట మండలం చిత్రియాల గ్రామానికి చెందిన 40 కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని తెలిపారు.సీఎం కేసీఆర్‌ను మూడోసారి ఎమ్మెల్యేగా సీఎంగా చూడాలని ప్రజలు పట్టుదలతో ఉన్నారన్నారు.బీజేపీ, కాంగ్రెస్‌లు అభ్యర్థులను ప్రకటించాలన్న ఢిల్లీ నాయకులే డిసైడ్ చేయాల్సిన దౌర్భాగ్యస్థితిలో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌మండల అధ్యక్షులు ముత్యాలసర్వయ్య, లోకసాని తిరపతయ్య,జెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్,దేవరకొండ పీఏసీఎస్ చైర్మెన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేశ్‌గౌడ్, యసానిరాజవర్ధన్‌రెడ్డి, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్,రమావత్ మోహన్‌కృష్ణ,బోయపల్లి రాములుగౌడ్,వేముల రాజు, బోడ్డుపల్లి కృష్ణ, రమావత్ లక్ష్మీపతి, జక్కులమున్నయ్య,పవన్, తదితరులు పాల్గొన్నారు.

మారుమోగుతున్న సోషల్‌మీడియా ప్రచారం

- **ప్రత్యేక కమిటీలు లక్షలాది రూపాయల ఖర్చు**

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలోని భువనగిరి ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నాయి. కార్యకర్తలు ఒక పార్టీ మరొక పార్టీపై దుమ్మెత్తి పోస్తున్నా రు. వాట్సప్, వెబ్, యూట్యూబ్ సోషల్ మీడియా ద్వారా గ్రూపులు తయారు చేసుకుని కార్యకర్తల ద్వారా ప్రజలకు ప్రచారం చేయిస్తున్నారు. ప్రత్యేకమైన సోషల్ మీడియా వింగ్ ఏర్పాటు చేసుకొని ముందుకు పోతున్నారు. కాంగ్రెస్ పార్టీపై కర్ణాటకను బూచిగా చూపిస్తూ అక్కడి నిరసన కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా తెలుపుతూ వ్యతిరేక ప్రచారం చేస్తూ బీఆర్ఎస్, బీజేపీలు దాడికి దిగుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ప్రస్తుతం జరిగిన పనిపై కేటీఆర్, హరీశ్‌రావు గత సభలలో దొర్లిన పొరపాట్లను హాస్యంతో చిత్రీకరిస్తూ తమ కార్యకర్తల ద్వారా పోస్టులు పంపిస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పై నామమాత్రంగా వ్యతిరేక ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పై పెద్ద ఎత్తున ప్రచారాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర రాజకీయాలతో పాటు కేంద్రంలోని రాహుల్ గాంధీని టార్గెట్ చేస్తున్నారు. ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధ ఘటనలను కూడా వాడుకుంటున్నారు. భువనగిరిలో బీజేపీ అభ్యర్థిగా ప్రచారం నిర్వహించుకుంటున్న గూడూరు నారాయణరెడ్డి తను వివిధ సందర్భాల్లో మాట్లాడిన ప్రసంగాలను ప్రస్తుత ప్రచార కార్యక్రమాలను సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. భువనగిరి నియోజకవర్గం లో పైళ్ల శేఖర్ రెడ్డి తను ప్రతిరోజు చేసే పర్యటనలు, అభివృద్ధి పనులను, వివిధ పార్టీ లనుండి చేరికలను చూపిస్తూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు. అదే తరహాలో ఆలేరు టిఆర్ఎస్ అభ్యర్థి విప్ గొంగిడి సునీత మంగలి, గౌడ, పద్మశాలి ,ముదిరాజు, రజక, కమ్మరి, కుమ్మరి, స్వర్ణకారులతో ఇతర సామాజిక వర్గాలతో వృత్తిదారులతో తమకు జరిగిన మేలు గురించి వివరిస్తున్న మాటల పోస్టులను ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆలేరు కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాల గురించి ప్రతిరోజు వాట్సఅప్ ద్వారా ప్రచారం చేయించుకుంటున్నారు. తన పర్యటనలు ఎప్పటికప్పుడు వివరిస్తూ కార్యకర్తల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారు. అదే తరహాలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేకమైన సోషల్ మీడియా వింగును ఏర్పాటు చేసుకొని మండలాల వారిగా కమిటీలు వేసుకున్నారు. ఆ కమిటీల ద్వారా ప్రతి గ్రామంలో ప్రచారం జరిగే విధంగా పోస్టింగ్‌లు చేస్తున్నారు. సోషల్ మీడియా గతంలో బీజేపీ అధికంగా వాడుకున్నప్పటికీ ప్రస్తుతం అన్ని పార్టీలు సోషల్ మీడియాను ప్రచార నిమిత్తం పెద్ద ఎత్తున వాడుకుంటున్నారు. ఆ ప్రచారంలో ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు లేకుండా ఎదుటివారిని హామీలను బలహీనపరిచే విధంగా తయారు చేస్తున్నారు. వీటి కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఈ సోషల్ మీడియా ప్రచారంపై నిఘా లేకపోవడంతో ఖర్చులు పరిగణనలోకి తీసుకునే అవకాశం అంతగా లేదు.



మంత్రులు కేటీఆర్,హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి సమక్షంలో చేరికలు

ఆలేరు టౌన్ : తెలంగాణ భవన్ లో మంత్రులు కేటీఆర్ ,హరీష్ రావు ,జగదీష్ రెడ్డి విప్ సునీత మహేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బూడిద. బిక్షమయ్య గౌడ్ ల సమక్షం లో వ్యాపారవేత ఆత్మకూరు మండలం, సింగారం వాసి ,కొప్పుల హరిదీప్ రెడ్డి ఆలేరు నియోజకవర్గంలోని సర్వేపల్లి సర్పంచ్ సుంకిశాల ఎల్లయ్య , మాజీ సర్పంచ్ బద్దుల స్వామి, వార్డు మెంబెర్స్ మలెన్న సిద్దులు , బద్దుల స్వామి , యూత్ ప్రెసిడెంట్ సురేష్ ,రహింఖాన్ పేట, పోతిరెడ్డి పల్లి, పారుపల్లి, పల్లెర్ల, సింగారము, కొరటికల్ , దుప్పెల్లి, నుండి దాదాపు 1500 మంది కార్యకర్తల చేరికలు జరిగాయి. గులాబి కండువాలు కప్పి పార్టీ లోకి మంత్రులు ఆహ్వానించారు.



యువత విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

- **డీఎస్పీ నాగభూషణం**

పెన్‌పహాడ్:యువత చదువుపై దృష్టి పెట్టి ప్రభుత్వ కొలువులు సాధించాలని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం అన్నారు. మండల పరిధిలోని భక్తాళ్లపురం గ్రామంలో చైతన్య వేదిక నిర్వహించిన దసరా ఉత్సవాలలో భాగంగా బీరవోలు శ్రీహర్ష అధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. యువతపై తల్లీదండ్రులు పెట్టుకున్న ఆశలను చదువు ద్వారానే సాకారం చేసుకోవచ్చునని తెలిపారు. విగ్రహ దాత కాస క్రాంతి నాయుడు, సహాయ సహకారాలు, ఉదయ్ రణధీర్, మానేపల్లి సాయి, ఆర్థికంగా సహకారాన్ని అందించిన పెద్దలకు చైతన్య వేదిక సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, శ్రీరాములు, రమేష్ నాయుడు, ఆదివయ్య, క్రాంతి, సాయికుమార్, లింగరాజు, సతీష్, జానకిరాములు, వార్డ్ సభ్యులు ఉపేందర్, పీరయ్య, నవ్యక్రాంతి, వినయ్ కుమార్, వెంకటేష్, ముత్తయ్య, జ్యోతి బస్, వేణు, పండు, మధు, లింగయ్య, అశోక్, నాగేంద్ర బాబు, కక్కయ్య, వెంకన్న, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

రామన్నపేట:మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ బొడిగ చంద్రకళ శ్రీనివాస్, గౌడ సంఘం అధ్యక్షులు బొడిగ ఆంజనేయులు, యాదవ సంఘం అధ్యక్షులు ముకంబుల మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగ కిరణ్ కుమార్, వార్డు సభ్యులు జక్కుల మల్లేష్, నాయకులు కంచి స్వామి, కంచి శ్రీహరి, కొండకింది శేఖర్ రెడ్డి, ముకంబుల బుచ్చయ్య, పబ్బు మల్లయ్య, జాల లింగస్వామి లను పార్టీ కండువా కప్పి వేముల వీరేశం పార్టీలోకి ఆహ్వానించారు.

ప్రజా ఆశీర్వాద సభకు మైదానాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గొంగిడి సునీత



నవతెలంగాణ-ఆలేరు టౌను

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల.చంద్రశేఖర రావు, ఈనెల 29 ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు హాజరవుతున్నందున ,స్థానిక స్టేడియం సమీపంలో సాయి ప్రశాంత్ వెంచర్ లో స్థలాన్ని, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి ,సునీత మహేందర్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 29వ తారీఖున జరిగే సభకు సుమారు 50వేల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నామని, హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించామని, అన్ని సౌకర్యాలను ఏర్పరచడానికి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా పార్కింగ్ స్థలాన్ని పరిశీలించమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి. శంకరయ్య పట్టణ అధ్యక్షుడు పుట్ట.మల్లేష్ గౌడ్, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ ఆడెపు.బాలస్వామి, మార్కెట్ వైస్ చైర్మన్ పోరెడ్డి. శ్రీనివాస్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు మొరిగాడి. వెంకటేష్ గౌడ మార్కెట్ డైరెక్టర్ పత్తి.వెంకటేష్, పాసికంటి. శ్రీనివాస్, కౌన్సిలర్ బేతి. రాములు, రాయపురం. నరసింహులు, కందుల.శ్రీకాంత్, నాయకులు గ్యాదపాక. నాగరాజు,, వస్పరి. శివ, దయ్యాల. సంపత్,యూత్ నాయకులు పూల.శ్రవణ్, అందే. భరత్, బాసాని. ప్రశాంత్, జింకల.భరత్ పల్లె. మహేష్ ,కందుల. వినయ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు మండలం శారాజీపేట గ్రామం నుండి బీఆర్ఎస్ పార్టి నుంచి ,ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో 50 మంది యువకులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి బీర్ల ఐలయ్య తోనే సాధ్యం అయితుందని అషాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఐల .రాములు, చిరబోయిన యాకయ్య, దూడల బిక్షపతి, ఐల లక్ష్మయ్య, ఐలవీరయ్య ఐల శ్రీకాంత్, ఐల. మల్లేష్ ,వస్పరి. రాములు, వస్పరి. గణేష్ ,బండ.సత్తయ్య ,బుర్ర. మల్లయ్య , ఎలుగాల .అంజయ్య , పెండ్యాల. లక్ష్మయ్య, మొరిగాడి.సురేష్ , పుట్టల. పరుశురాములు, పుట్టల. వెంకటేష్ , పుట్టల. నాగరాజు, దూడల. సత్తయ్య , దూడల .రామచంద్రు ,దూడల. శ్రీనివాస్ ,నిడిగొండ. నాగరాజు, దూడల.శ్రీకాంత్, చింతకింది. బలరాం,దూడల. లక్ష్మయ్య పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొండ్రాజు. వెంకటేశ్వర్ల రాజు, ఎంపీటీసీ. బత్తుల నరేందర్ రెడ్డి, ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు చిలుకు. కిష్టయ్య ,గ్రామ శాఖ అధ్యక్షులు కంతి. నాగరాజు ,ఉప అధ్యక్షులు . నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సునీతను గెలిపించాలంటూ పూజలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్



ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా మూడవ సారీ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శరాజీపేట సర్పంచ్ బండ పద్మ పర్వతాలు స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంతి. మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు బండ.మహేందర్, వార్డు సభ్యులు దూడల.శ్రీధర్ గౌడ్, పసుపుల.సురేష్, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ.రామ్ నర్సయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ మొరిగాడి. శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు మొరిగాడి అశోక్ గౌడ్, కంతి రాజ్ కుమార్, దయ్యాల సమ్మన్న, పుట్టల కిష్టయ్య, బాబు, దూడల ఎల్లయ్య గౌడ్, దూడల శ్రీను గౌడ్, ఉప్పు యాదగిరి, ఆడపు అంజయ్య, కడారి బాలయ్య, పుట్టల రమేష్, మల్లయ్య, దూడల అంజయ్య గౌడ్, పంతుల సత్యనారాయణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. శివనేనిగూడెం చెరువును రిజర్వాయర్‌గా మారుస్తాం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సోనియాగాంధీ, కాంగ్రెస్ పార్టీ త్యాగం చేస్తేనే తెలంగాణ వచ్చిందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు.ఆదివారం చిట్యాల పట్టణంలోని ఒకటో వార్డు శివనేని గూడెంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కోలాటనృత్యాలతో ఊరేగింపుగా సభాస్థలికి చేరుకొని వీరేశం ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు రూ. 280కోట్లతో పిలాయి పిల్లి ధర్మారెడ్డి కాల్వ పనులకు టెండర్లు అయినప్పటికీ ఐదు సంవత్సరాలు పూర్తి అయిన కాల్వ పనులు పూర్తి చేయక మంత్రి, ఎమ్మెల్యే ఈ ప్రాంతానికి అన్యాయం చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే శివనేనిగూడెం చెరువును రిజర్వాయర్‌గా మారుస్తానన్నారు.ఉద్యోగ పరీక్షలు సరిగ్గా నిర్వహించక విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటుంటే ఈ ప్రభుత్వానికి ఓటు ఎందుకు వేయాలని ప్రశ్నించారు. 6 గ్యారం టీలు అమలు చేస్తాం నూరు సీట్లు ఇవ్వండి అనే నినాదంతో కాంగ్రెస్ ముందుకుపోతుందన్నారు. ఈ సందర్భంగా గాదే ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులకు వేముల వీరేశం కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుబ్బాక అమరేందర్‌రెడ్డి, చిట్యాల మాజీ జెడ్పీటీసీ శేపూరి యాదయ్య, దూదిమెట్ల సత్తయ్య, గుడిపాటి లక్ష్మీ నర్సు, బట్టు ఐలేష్, కాటం వెంకటేశం, జడల చిన్న మల్లయ్య యాదవ్ ,ఎద్దులపురి కృష్ణ , ఎడ్ల మహాలింగం, మల్లేష్ ,మహేందర్‌రెడ్డి,బోడ స్వామి తదితరులు పాల్గొన్నారు.

'అవమానం భరించలేకనే బీఆర్ఎస్‌కు రాజీనామా'

- **మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డీ**

నవతెలంగాణ-కోదాడరూరల్



అవమానాలు భరించలేకనే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని తాజా మాజీ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డీ అన్నారు. ఆదివారం పట్టణంలో వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తన అనుచరులతో కలసి రాజీనామా చేసి మాట్లాడారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన అవమానాలు భరించలేకనే పార్టీకి రాజీనామా చేస్తున్నానని అన్నారు. వీటితోపాటు పలువురు సర్పంచులు రాజీనామా చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.